# ప్రణయ పీడితుల సంక్షేమ సమితి

— ఎమ్. హరి ❋

"ఇదిగో చూడు అవతారం. నేను తలుచుకుంటే నీకో గొర్రెతోక లాంటి ఉద్యోగం యిప్పించగలను. కాని నీలాంటి జీనియస్సులు రాజకీయాల్లో బాగా రాణిస్తారు. నువ్వు ముప్పై సంవత్సరాల సర్వీసులో సంపాదించేది ముచ్చటగా మూడేళ్ళల్లో కూడబెట్టే మార్గం చూపిస్తాను. నా మాటవింటే నిన్ను మునిసిపల్ కౌన్సిలర్ చేస్తాను" అంటూ సిగరెట్ వెలిగించాడు ప్రజానాథ్.

"మనకేకాదు ఈ మునిసిపాలిటీకి నాథుడు ఒంటి వారు ఈ ప్రజానాథ్ గారు. పదవివున్నా లేకపోయినా వీరే మనకి నాథుడు. వీరి మాటకి తిరుగులేదు. అయినా పిలిచి పదవిని యిస్తానంటే యింకా ఆలోచనలు ఎందుకు అవతారం? స్వచ్ఛమైన కత్తిలేని మోసంతో నిన్ను వంచించాడు హరిదాసు. నీ ప్రేయసిని నీకు దాకకుండా చేశాడు. ఆ ప్రేమకుమారి నిన్ను పొందన్ని మా సుపుత్రుడ్ని కూడా కాదని మాజీ మంత్రిగారి బావమరిది బావని వరించింది. ఆ హరిదాసుకీ, ప్రేమకుమారికి మంచి గుణపాఠం చెప్పే అవకాశం మనకిప్పుడు లభించింది" అంటూ హితబోధ ప్రారంభించాడు ఉభయానందం.

అవతారానికి నోట మాటరావడంలేదు. టీ పాయ్ మీద బ్రాందీ సీసాలూ, గాజుగ్లాసులు, చికెన్ బిర్యానీ పగ్గైరాక్ని ఆబతో చూస్తూ వాళ్ల చెప్పే మాటల్ని వింటున్నాడు. "అవతారం.... ముందు మందు పుచ్చుకో ధైర్యం వస్తుంది. పెగ్గుపెగ్గుకీ నీ ప్రతిభ పెరుగుతుంది. ఆ హరిదాసుకి ఎడ్రస్ లేకుండాచేస్తావు" అంటూ గ్లాసుల్లోకి బ్రాందీని వొంపాడు ప్రజానాథ్. సోడా, అయిస్ ముక్కల్ని కలిపాడు ఉభయానందం. వాళ్ళిద్దరి బలవంతంమీద గ్లాసుని నోటిదగ్గరికి చేర్చాడు అవతారం.

"నువ్వు చేయవలసిన పని చాలా సింపుల్. వచ్చే శుక్రవారం మెయిన్ బజారులో అల్లరీ, కల్లోలం సృష్టించాలి. లాఠీచార్జీ జరగాలి సమ్మెలూ, బంద్ లు. ఊరేగింపులు ధర్నాలు, పత్రికా ప్రకటనలు, నిరాహారదీక్షలు. ఏలేవే అనుకో. విరివిగా జరిపించాలి" అంటూ గడగడా బ్రాందిని తాగేశాడు నాథ్.

"లూటీలు జరిపించినా ఫరవాలేదుగానీ మెయిన్ బజారులో మా బావమరిది చెప్పుల షాపు జోలికి మాత్రంపోకండి. ఆ షాపు నాస్వార్జితం" అంటూ అందుకున్నాడు ఉభయానందం.

"లూటీలా? లాఠీచార్జీలా? బాష్పవాయువులా?" అంటూ కళ్ళుతేలేశాడు అవతారం.

"కంగారుపడకు. కాల్పులు జరిగితేగాని ఏ ఉద్యమానికైనా గుర్తింపురాదు. రెండు మూడు శవాలులేస్తే మరింత శ్రేష్టం. ఇక నీ యిష్టం. నువ్వు ఏ సమస్యమీద ఎటువంటి ఉద్యమం నడుపుతావో మాకు అనవసరం, మాకు కావలసినవి అల్లరీ, కల్లోలం, కాల్పులు. రెండు మూడు శవాలు అంతే. వీటికి కారణం హరిదాసని నిరూపించాలి. నీకేం భయంలేదు, నీ వెనుక మన రౌడీలు వుంటారు" అంటూ కోడికాలునికరకరమని నములసాగాడు ప్రజానాథ్

"అవతారం ప్రస్తుతానికి ఈ డబ్బు నీ దగ్గరవుంచు. ఇది ప్రజా ఉద్యమమని నమ్మించడానికీ, మామూలు సాదాసీదా జనాన్ని పురిగొల్పడానికి ఈ డబ్బు బాగా ఉపయోగపడుతుంది. నువ్వు చేయవలసినపని..." అంటూ అవతారం చెవిలో చెప్పినట్లు చెప్పసాగాడు ఉభయానందం.

* * *

అనగనగా ఒక వూరు. ఆ వూరికో మునిసిపాలిటీ, ఆ పురపాలక సంఘానికో ఛైర్మన్. ఆ అధ్యక్షుని పేరు ప్రజానాథ్. ఆయన తల్లో



నాలికా, రాజకీయాల్లో సతికాయ హరిదాసు అతనికో కూతురు. ప్రేమకుమారి నామధేయం.

ఆ వూరి శివార్లలో ఓ ఏకోపాధ్యాయ పాఠ

**అప్పుడే ఉంగా ఉంగా అంటూ రాజకీయాల్లో పారాడుతున్నాడు ఉభయానందం రామునికి జయము అగుగాక రావణునికి జయము అగుగాక అంటూ యిటూ అటూ అంగలు వేస్తూ చివరికి అధికారం వున్న హరిదాసు వెూచేతుల క్రిందికి చేరాడు ఉభయానందం.**


శాలి. ఆ బడికి టోపీలేని పాలకుడు కుచేల రావు ఆ కుచేలరావుకి పిల్లలు పదిమంది. వారిలో ప్రథముడు అవతారం.

ప్రాథమిక పాఠశాలలో ప్రేమకుమారీ, అవతారాలమధ్య ప్రేమకాదు, కాదు. స్నేహం అంకురించింది. ఇద్దరూ ఎదురెదురు పెంకు టిళ్ళలో వుండేవారు.

హైస్కూల్లో వారి స్నేహం మొక్కై పూలుపూసింది. ఆ కాలంలోనే హరిదాసు మునిసిపల్ కౌన్సిలరై పెంకుటింటిని డాబాగా మార్చాడు. సరిగ్గా జీతాలురాని కుచేలరావుగారి పెంకుటిల్లు శిథిలమయింది.

ప్రజానాథ్‌ని ఆయన భార్యకి మాత్రమే భర్తగా మార్చి ప్రజలకి హరికథలు చెప్పి ఆకట్టుకుని ఆ వూరి చైర్మన్ అయినాడు హరిదాసు. తన డాబాని మూడు అంతస్తుల బంగళాలా మార్చి ఆ మునిసిపాలిటీకి ఏకైక నాయకుడిగా. జిల్లా నాయకులజేబుల బరువుగా ఎదిగిన హరిదాసు, ప్రజానాథ్‌కి ఎడ్రెస్ లేకుండా చేశాడు. పాఠశాలలో నలుగురు టీచర్లు పెరిగారు. పిల్లలు ఎదగడంవల్ల అప్పులపాలైన కుచేలరావు వూరింట్లో వుంటున్నాడు.

అవతారం ప్రేమల స్నేహం కాలేజీలో ప్రేమా. పెళ్ళంటూ కొమ్మల్ని రెమ్మల్ని పెంచి తెగమాసేసి అద్దెకుతెచ్చిన ఆరున్నొక్క సవ లలు ఛెడామడా చదివేసి "మమ్మల్ని ఆ భగవంతుడు కూడా విడదీయలేడు నాన్నా. మీరు మా ప్రేమని త్రుంచలేరు అవతార్‌ని విడిచి నేనొక్క క్షణంకూడా వుండలేను. అతనుకూడా డిటో. మా ప్రేమకోసం, పెళ్ళికోసం ఈ ఆస్తినీ, అంతస్తునీ, చివరికి మిమ్మల్ని కూడా వదులుకోవడానికి సిద్ధమే" అంటూ అతి బరువైన డైలగుల్ని చాలా సునాయాసంగా చదివింది. ఒక్కగానొక్క కూతురు తన మాట కాదనేసరికి తలకొట్టేసినట్లయింది. హరిదాసుకి.



పెద్దమ్రానై కూర్చుంది. ఆ మ్రానుని ఎలా తెగ్గొట్టాలో తెలీక తికమకపడి, గారాబంగా పెంచిన కూతుర్ని ఏమనలేక తన అంతస్తునీ, ఆస్తినీ, చూపిస్తూ ఆమె మనసుని మళ్ళించడానికి శతవిధాల ప్రయత్నించాడు హరిదాసు.

అప్పుడే ప్రేమకుమారి తెలుగు సినిమాలు

# ట్వింక్ ఇడ్లీ స్టాండ్ (శ్రమ లేకుండా మీరు రుచికరమైన ఇడ్లీలు తయారుచేసుకోవడం కోసం)





ట్వింక్ ఇడ్లీ స్టాండ్ నమూనా ఆవిరి బాగా తగిలేందుకు వీలు కల్పిస్తుంది. అంచేత ఇడ్లీలు మరింత తొందరగా, మరింత మెత్తగా, పువ్వుల్లా తయారై బయటి కొస్తాయి. ట్వింక్ ఇడ్లీ స్టాండ్, మామూలు ఇడ్లీ పాత్రల కంటె 25% బరువైన ఒకటో రకం లోహంతో తయారైనది. అంచేత ఏళ్ల తరబడి మన్నుతుంది.

ఎంతో సులభంగా శుభ్రపరచుకోవడం కోసం, కన్నాలు లేకుండా ప్రత్యేకమైన నమూనాతో రూపొందించబడింది ట్వింక్ ఇడ్లీ స్టాండ్.

రెండు సైజుల్లో దొరుకుతోంది: 12 ఇడ్లీల కోసం 4–ప్లేట్ల ఇడ్లీ స్టాండ్ (5–లీటర్ల హాకిన్స్‌లో పెట్టుకోవచ్చు), 18 ఇడ్లీల కోసం 6–ప్లేట్ల ఇడ్లీ స్టాండ్ (6.5 లీటర్ల లేదా అంతకంటే పెద్ద హాకిన్స్‌లో పెట్టుకోవచ్చు).

ఇవాళే మీ హాకిన్స్ విక్రేతను ట్వింక్ ఇడ్లీ స్టాండ్ ఇమ్మని అడగండి లేదా ఈ చిరునామాకు వ్రాయండి:

ప్రెషర్ కుక్కర్స్ అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్,
పి. ఒ. బాక్స్ 6481,
బొంబాయి 400 016.



**ట్వింక్ ఇడ్లీ స్టాండ్**

హాకిన్స్® ప్రెషర్ కుక్కర్ల నిర్మాతలు తయారుచేసినది.

®హాకిన్స్ మరియు హాకిన్స్—యూనివర్సల్ అనేవి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కులు.
©1981 కాపీరైట్ యొక్క రిజిస్టర్డ్ వాడకం దారులు ప్రెషర్ కుక్కర్స్ & అప్లయన్సెస్ లిమిటెడ్.

PCA product

everest/82/PCA/14-II




## అందం

"భార్యని ఎన్నుకునేప్పుడు అందానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. అందం శాశ్వతం కాదు!" అన్నాడు సత్యనారాయణ. అందంగా లేదని లక్షల కట్నం తెచ్చే అమ్మాయిని కొడుకు ఎక్కడ కాదంటాడోనని ఆయన భయం.

"నిజమే నాన్నా! కానీ అనాకారితనం మాత్రం శాశ్వతమేగా" గొణిగాడు కొడుకు.

—కిషన (హైదరాబాద్)

"అప్పుడే భంగా.....ఉంగా..... అంటూ రాజకీయాల్లో పాకాడుకున్నాడు ఉభయానందం. రామునికి జయము అగుగాక రావణునికి జయము అగుగాక అంటూ యిటూ, ఆటూ అంగలు వేస్తూ చివరికి అధికారం వున్న హరిదాసు మోచేతుల క్రిందికి చేరాడు ఉభయానందం.

"దాసుగారూ! మీరు అనవసరంగా కంటతడి పెడుతున్నారు. మీ అమ్మాయిగార్ని సిటీకి పంపించండి. ఇట్టే మారిపోతారు. ఆ రాజధాని గాలి తగిలితే ఈ పురపాలక సంఘ ప్రేమికుల్ని మరిచిపోతారు. ఓడలాంటి కార్లున్న ఈ బ్రాడ్ని ప్రేమిస్తారు. కాబోయే మంత్రిగార్ని ప్రేమిస్తారు. నా మాట నమ్మండి" అంటూ హరిదాసుని ఒప్పించి ప్రేమకుమారిని రాజధానికి పంపించి తనపుత్రరత్నానికి గ్రీన్‌సిగ్నలు యిచ్చాడు ఉభయానందం.

పుత్రరత్నం ప్రేమకి సిటీని చూపిస్తూనే యథాశక్తి అతిశయోక్తులతో ఆమె అందాన్ని వర్ణించాడు. బార్‌లూ, కబ్‌లూ చూపించి హాయ్ హాయ్‌లూ, టాటాలు నేర్పాడు. ప్రేమకుమారి యువతీయువకుల విచ్చలవిడి తనానికి ఆకర్షితురాలై మందుమత్తుతో బాయ్‌ఫ్రెండ్స్‌తో ఎంగేజ్‌మెంట్స్ ఫిక్స్ చేసుకునేస్థితికి ఎదిగింది. అవతారాన్ని మర్చిపోయి పుత్రరత్నానికి వీడ్కోలు చెప్పి హరిదాసు పంపే డబ్బుతో ఆనందపు అంచుల్లో విహరించసాగింది. ఎవరికి అధికారంలో వున్న బాగా డబ్బున్న లవర్ని సెటిల్ చేసుకుంది. పుత్రరత్నం పురపాలక సంఘానికి తిరిగివచ్చాడు. నిరుద్యోగి అయిన



### నాయకుడు

తెలుగు క్లాసు—

"చంద్రం! దేశంలో గొప్ప నాయకు డెవరు?" అడిగారు మాస్టారు.

"అమితాబచ్చన్" ఠక్కున చెప్పాడు చంద్రం.

—ఎస్. ఎన్. ఆర్. (అనాసాగరం)

అవతారం మందుపుచ్చుకోలేక మంచినీళ్ళు త్రాగసాగాడు ప్రేమకుమారిని మరిచిపోవడం కోసం.

"పార్టీలు మార్చినంత తేలికగా ప్రేమ కుమారిగారు ప్రేమికుల్ని మారుస్తున్నది. అమ్మాయిగారు మన చేయిదాటిపోయేట్లుగా వున్నారు" అంటూ హెచ్చరించాడు ఉభయానందం.

"మనచేయి అంటున్నారు మీ హద్దుల్లో మీరుంటే మంచిది. చైర్మన్‌గారి కూతురు మంత్రిగారి కోడలుగావడం రాజకీయరివాజు. మీ హద్దుల్లో మీరుండండి" అని హరిదాసకిసరేసరికి వాళు మండిన ఉభయానందం ప్రజానాథ్ పంచనచేరాడు. వచ్చే ఎన్నికలలో హరిదాసుని పడగొట్టడానికి పథకాలు వేశాడు. అవతారాన్ని చేరదీసి రెచ్చగొట్టాడు.

* * *

ప్రణయ పీడితుల్లారా స్వాగతం. సుస్వాగతం. మనకోసమే ఈ ప్రణయ పీడితుల సంక్షేమ సమితి. ఈ సమితి యావజ్జీవ సభ్యులకి స్వాగతం—" అంటూ రెండుచేతులు ముందుకుచాచి అభినయ పూర్వకంగా అన్నాడు అవతారం.

ఆ గదిలో పట్టుమని పాతికమంది లేరు. కొందరు అతని మాటలగారడీకీ మరికొందరు అతనిచ్చిన డబ్బుకీ తలలూపుతున్నారు.

"మనం ప్రేయసులచే తిరస్కృతులం, ప్రేమకి బహిష్కృతులం, నేడిక్కడ సమావేశమైన మనకందరికీ వేరువేరు కథలున్నా అభిదరికథా, బాధా, వ్యధావాక్కులే అదే మనం ప్రేమ చేత దోపిడీచేయబడినాము. మనల్ని త్యాగమూర్తులుగా తాగుబోతులుగా సృష్టించి వేలకివేలు గడిస్తున్నారు రచయిత్రు(త)లు. బోలెడంత సంపాదిస్తున్నారు సినిమా వాళ్ళు. మనపై జరుగుతున్న ఈ దోపిడీకి అంతంలేదా? ఈ పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గసంస్కృతి సరిసాక్షారం యింతేనేమో? భూస్వామ్య బూర్జువా వ్యవస్థ అంతమైతేగానీ మనకి నిష్కృతిలేదా? సామాజిక అవగాహనతో సుశాస్త్రీయ దృక్పథంతో సాత్విక దృష్టిని పారద్రోలి మనకి మౌలికంగా అవసరమైన ప్రేమకి క్రియాశీల వైఖరితో విమోచనమార్గం కావాలి. చూపాలి గతితార్కిక—"

ఆ గదిలోనివాళ్ళు అతని ఉపన్యాసం వినలేక తల్లడిల్లిపోతున్నారు. విలవిల్లాడి పోతున్నారు. అయినా బయటికి వెళ్ళలేకపోతున్నారు. కారణం ఆ గదిలో అందుబాటులోవున్న కైమా పకోడీలూ, బీర్‌సీసాలు, అవతారం తన ధోరణిలో అనర్గళంగా చెప్పుకుపోతున్నాడు.

....ఈ ప్రపంచంలో ఎవరిగోల వాళ్ళది. ఎవరూ మనల్ని పట్టించుకోవడంలేదు. కారణం మనకి ఓ సంఘంలేదు. ఏ వొక్కడూ ఏదీ సాధించలేడు. అందుకే ఈ సంఘం. మనకోసమే ఈ సమితి ఏర్పడింది. మన ప్రేమలు విఫలంకావడానికి కారణం ఎవరు? విధాత. బ్రహ్మ. ఆ విరించి మన నుదటరాసిన రాతలవల్ల మన ప్రేమలు ఫలించలేదు. బ్రహ్మదేవుడికి మన మునిసిపాలిటీలో దేవాలయం లేదు. ఆ గుడి లేకపోవడంవల్ల మన ప్రేమలు ఫలించడంలేదు. ఆ దేవుడికి మన మునిసిపాలిటీలో దేవాలయం కట్టించవలసిన అవసరం ఎంతైనావుంది. ఆ దేవుడ్ని నిత్యం ఆరాధించడంవల్ల మన ప్రేమ సమస్యలన్నీ పటాపంచలవుతాయి. మన తలరాతలు మారుతాయి. అందుకు మనం వెంటనే గుడికట్టించాలి. డబ్బుకావాలి. ప్రజల దగ్గరికి వెళ్దాం. వాళ్ళని


ఉగాది కార్డులు
బాపు రమణీయ రూపకల్పన



వినియోగదారులకు సెట్‌లు

| | | |
|---|---|---|
| బాపుసెట్ (5 కార్డులు) | రు. | 9-00 |
| బాపుడబుల్ సెట్ (10 కార్డులు) | రు. | 16-00 |
| ఎస్సార్టెడ్ సెట్ (6 కార్డులు) | రు. | 8-00 |
| ఉగాదిసెట్ (11 కార్డులు) | రు. | 15-00 |

డీలర్లకు సెట్‌ల సౌకర్యం

| | | |
|---|---|---|
| బాపుసెట్ 60 కార్డులు | రు. | 65-00 |
| ఎస్సార్టెడ్ సెట్ 72 కార్డులు | రు. | 65-00 |
| ఉగాదిసెట్ 132 కార్డులు | రు. | 120-00 |

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డరుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి. లేదు.

**Cards Crafts Classics**
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002

SA-SUC/82-7

ఎడ్యుకేట్ చేద్దాం. చందాలు వసూలుచేద్దాం. మన తలరాతలు మార్చుకుందాం. రేపు శుక్రవారం మెయిన్ బజార్‌లో—"


* * *

అప్పుడే బ్రాందీషాపుకి రిబ్బన్ కత్తిరించి పిచ్చాపాటీ మాటాడుతున్న హరిదాసుని చుట్టుముట్టింది కుర్రకారు. అవతారం చందా అడిగాడు. లేదు పోపో అని విసిరికొట్టాడు హరిదాసుగారు. డౌన్ డౌన్ అంటూ మర్యాదగా నినాదాలు చేశారు కుర్రకారు. అవతారానికి కొంచెందూరంలో పొంచివున్న రౌడీలు సమయం కోసం ఎదురుచూస్తున్నారు.

"నేనేం స్వంతానికి అడగటం లేదు. మన వూరి ప్రజల క్షేమం దృష్ట్యా అందరి తలరాతలు మారాలని" అవతారం ఏదో చెబుతున్నాడు. హరిదాసు వాగ్వివాదానికి దిగాడు. బ్రాందీషాపు వాడికి బి. పీ. పెరుగుతున్నది. అల్లరి చోటు చేసుకుంటున్నది. అరుపులు పెచ్చురేగిపోతున్నాయి. కల్లోలం యథేచ్ఛంగా విహరిస్తున్నది. షాపులు మూస్తున్నారు. పరుగులు, కేకలు అరుపులు, ఏడ్పులు, లాఠీచార్జీ, బాష్పవాయువు వదిలారు పోలీసులు.

* * *


మీకు బేబీ/బాబు కావాలా



స్త్రీసంజీవి నెం.2 సంతాననిధి

ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా వలన లబ్ధి సంతానవంతులైరి. ఇచ్చిన యోగశాస్త్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయంవీధి, పవాలి-2. | 2వ లైను కేదారేశ్వరపేట విజయవాడ-3


"అయ్యా. అదిఅసలు విషయం. అవతారం ఎవరో కాదు మనవాడే. అతను స్వయానా హరిదాసు అమ్మాయిగారి మాజీ ప్రియుడు. వాళ్ళప్రేమ పెళ్ళిగా మారుతుందని మేమెంతో సంతోషించాం. హరిదాసుగారు ప్రేమకుమారికి వేరే రిచ్‌మాచ్ సెటిల్ చేశారు. నిరుద్యోగి అయిన అవతారం మా వూళ్ళో ఏదో గుడి కట్టించాలని చందాలకై బయలుదేరాడు. అతని వెంట వున్న వాళ్ళంతా కాలేజీ పిల్లలే. బ్రాందీషాపు దగ్గర హరిదాసుగారు అవతారాన్ని రెచ్చగొట్టారు. అల్లరి ప్రారంభమయింది. దాన్ని ఆసరాగా తీసికొని రౌడీలు విజృంభించారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఇదీ అసలు కథ. ఇప్పుడు మా మునిసిపాలిటీలో హరిదాసుని అందరూ ఏవగించుకుంటున్నారు. లాఠీచార్జీపై న్యాయ విచారణ జరగాలంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో హరిదాసుగారికి ఛైర్మన్ టికెట్ యిస్తే చేతులారా మాక మునిసిపాలిటిని పోగొట్టుకున్నటు అవుతుంది" అంటూ అపరిమితమైన వినయంతో విన్నవించాడు ప్రజానాథ్. బుల్లి చేతుల వాడు తల పంకించాడు. ఆ తరువాత తీరిగ్గా జేబులు తడుపుకున్నాడు.

ఉభయానందం కనుసైగ చేయడంతో ప్రజానాథ్ నోట్ల కట్టల్ని బుల్లిచేతుల వాడి జేబుల్లో కూరాడు. కడుపు నిండినట్లు తేన్చి దగ్గరగా అన్నాడు బుల్లి చేతులవాడు. "ఇంతకీ మీరనేది ఏమిటీ? ఈ అల్లర్ల వల్ల హరిదాసు పాపులారిటీ పోయిందంటారు ప్రజలు ఏవగించుకుంటున్నారని అంటారు. అతనికి టికెట్ యివ్వొద్దంటారు. అంతేగా మీరు చెప్పేది. నేను ఎంక్వైరీ కమిటి అధ్యక్షుడ్ని. మీ వాదన విన్నాను హరిదాసు చెప్పేది కూడా విన్నాక ఛైర్మన్ టికెట్ ఎవరికివ్వాలో నిర్ణయిస్తాను" అంటూ హాండ్‌బాగ్ జిప్ లాగాడు. ఆ బాగ్‌ని కూడా నింపి శారీరకంగా నమస్కార బాణాలు వదిలి బయటపడ్డాడు ప్రజానాథ్. ఉభయానందం అయన్ని అనుసరించాడు.

వాళ్ళు అలా వెళ్ళగానే ప్రవేశించాడు హరిదాసు. ఆయన్ని చూడగానే కళ్ళు పెద్దవి చేసి "హరిదాసు గారే యిక్కడికి వచ్చారు. జిలా నాయకుల రాయబారం వస్తుందనుకున్నాను, మా అవసరం యిప్పుడు గుర్తుకువచ్చిందా?" అంటూ కొంచెం ఎద్దేవగా మాట్లాడాడు బుల్లి చేతుల వాడు.

"అయ్యా నమస్కారం. మీ గ్రూప్‌కి నమస్కారం. మీ విరోధులకి యివేనా తిట్లూ. శాపనార్థాలు" అంటూ గొణుక్కోసాగాడు హరిదాసు.



**వెళ్ళిపోవడమా?**

"నాకు స్నేహితుడనే వాడేలేడు. కారణం నేను జానపద సినిమా కంపెనీలో పనిచేస్తున్నాను. గుర్రాలకి దాణావేసి వాటిని రోజూ కడగాలి. ఇంటికి వెళితే గుర్రాల వాసనని ఎవరూ నా దగ్గరికి రారు." వాపోయాడు గురువారావు ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ దగ్గర.

"ఇంకో ఉద్యోగంలో చేరచ్చుగా?" సలహా ఇచ్చాడు టి.పి.సి.

"ఏమిటీ? ఫిల్మ్‌ఇండస్ట్రీనుంచి వెళ్ళిపోవడమా?" కోపంగా అరిచాడు గురవారావు.

—కిషన (హైదరాబాద్)

"హరికథలు తరవాత, విషయంలోకి రండి"

మీరంతగా చెప్పాలా? మీ జేబులు ఖాళీగా వుండవని తెలుసు అందుకే అంతా యింట్లోనే యిచ్చాను. ఇక అసలు విషయం, అవతారానికి మా అమ్మాయిని యిచ్చి పెళ్ళి చేస్తున్నాను. రంగరంగవైభోగంగా మావూళ్ళో చేస్తున్నాను. ఈ దెబ్బతో ఆపోజిషన్ అంతా చిత్తైపోతారు"

"నిజమా" అంటూనే యింటికి ఫోన్ చేశాడు బుల్లి చేతులవాడు.

"నన్ను మీరింకా అనుమానిస్తున్నారు. మీ యింట్లో డబ్బు ఇచ్చాను. మా అమ్మాయి పెళ్ళికి శుభలేఖలు కూడా అచ్చు వేయించాను చూస్తారా" అంటూ గణాచారిలా వూగుతున్నాడు హరిదాసు.

"మీ అమ్మాయి ఈ పెళ్ళికి వొప్పుకుందా?"

"అది మా అమ్మాయి. నా రక్తం పంచుకుని పుట్టింది. నేను ఛైర్మన్ అయ్యేంతవరకు అతనితో కాపురం చేయమన్నాను. ఓకేఅంది"

"మరి అవతారం"

"మనిషి బ్రతికేది డబ్బుకోసం. అది పుష్కలంగా అతనికిచ్చాను. అంతే అతను నా వెంట పడ్డాడు."

ఆలోచనలో పడ్డాడు బులి చేతుల వాడు.

"ఇప్పుడు ప్రపంచానికి కావలసింది ప్రేమా గీమా దోమా కాదు. దేవుడి గుడికాదు. అన్నం, నీడ, బట్ట. దారిద్ర్యాన్ని పారద్రోలడానికి కంకణం కట్టుకుందాం. ప్రజాసేవచేద్దాం. తిన్నది అరక్కపోయిన వాళ్ళకే ఈ ప్రేమలు ప్రణయాలు వాటికి గుడ్‌బై చెప్పి ప్రజా ఉద్యమంలో పాల్గొందాం. దేశ సేవ చేద్దాం.... వగైరా పదాలతో ఘాటైన ప్రతికా స్టేట్‌మెంట్ అవతారం చేత యిప్పించాను. పేపరు చూస్తారా" అంటూ రెచ్చగొట్టసాగాడు హరిదాసు.

❀